# "అసలు రహస్యం"

(మినీకథ)

రచన :

శ్రీ ఆదూరి వెంకట సీతారామమూర్తి.

చిన్నప్పట్నించీ రాజ మూర్తిని నాకు తెల్సు - ఎవ్వరితోనూ అట్టే మాట్లాడే వాడు కాదు. ఒకే వీధిలో వుంటున్నా ఎప్పుడో గాని నాతో మాట్లాడ్డు-సాయంత్రం ఐదు గంటలకు ఆఫీసునుండి యింటికొస్తే మళ్ళీ వుదయం పది గంటల వరకూ యిల్లు కదలడు - అతనికే రకమైన దురభ్యాసాలూ లేవు.

అటువంటిది మా ఆవిడ చెబితేనమ్మలేదు గాని రెండ్రోజులనుంచి చూస్తుంటే నాకే ఆశ్చర్యమనిపిస్తోంది.

"యేం కూరలో - మనంకొనే రెండు రూపాయల భాగ్యానికి అంతదూరం పోవాలా, యింటికొచ్చి అమ్మేవారి దగ్గిర కొంటే పోలా" అనే రాజమూర్తి యిపుడు పొద్దున్నే 7 గం. లకు సంచీ పట్టుకొని బయల్దేరి 9 గంటలకు వస్తున్నాడు. సాయంత్రం ఆరుగంటలకు షైరుకు బయల్దేరి ఎనిమిది దాటాకే యింటి ముఖం పడుతున్నాడు.

సంగతేమిటో తెల్సుకోవాలని వీధిలో నుంచుని అతను వచ్చే వేళకు నేనూ బయల్దేరి అసలు విషయాన్ని కదలేశాను. "ఈ మధ్యేమిటీ - నీ టైం టేబిలు మారిపోయింది" అని- రాజమూర్తి అర్థం కానట్లు చూశాడు.

"అదే - ఈ షైర్లూ అవీ మునుపు నీకు లేవుగా" అన్నాను. నవ్వి వూరుకున్నాడే గాని జవాబు చెప్పలేదు-అతని తత్వమే అంత- ఒకంతట బైట పడడు.

"మీ శ్రీమతితో తగువుగాని వేసుకున్నావేమిటి" అన్నాను మళ్ళీ లేదన్నట్లు తలూపాడు.

"మరి ? కాల్చుకుతినే చుట్టా లొచ్చారా" నాకున్న చదువుకొద్దీ రాజమూర్తి మీద ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాను.

"మా యింటికాదు. పక్కింటికొచ్చారు"

"ఆడా ? మగా ?"

"అందమైన ఆడ పిల్లలే" అన్నాడు నవ్వుతూ.

"మరి ? మీ ఆవిడ కనుమానమా ?"

"అబ్బే - అలాంటిదేం లేదు."

"మరిక నేం ?"

"వాళ్ళు రహస్యంగా మాట్లాడుకుంటే చెవుల్లో మైకు పెట్టి అరచి నట్లుంటుంది- ఈ వారం రోజుల్లోనూ వాళ్ళు రహస్యా లెప్పుడూ మాట్లాడుకోలేదు."

అసలు కారణాన్ని వివరించాడు రాజమూర్తి.

ఫోన్ నెం. 21286

